పీఠిక.


శ్లో॥ శ్రీపుష్పగిరి పీఠస్థః శంకరాచార్య వేషధృత్।
శ్రీకరశ్చంద్రమౌళీశో దీయాదా చంద్రతారకమ్॥

మహాశయులారా!

ఈ శతకమును రచింప సాహసించినది మొదలు పూర్తి చేయఁగలనా యను భీతిగల్గెనుగాని, శ్రీమజ్జగద్గురు పుష్పగిరి చంద్రమౌళీశ్వర స్వామివారి యనుగ్రహ విశేషమున, 100 పద్యములను రచించి, బ్ర॥ జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రిగారికి, నాపద్యములనుజూపింప, వారత్యాదరణతో, నాయందుఁ బుత్రప్రేమగల్గి పద్యముల యందలి గుణ దోషముల వివరించి, సవరించిరి. ఇద్దాని నచ్చుగూర్పింపఁ గుతూహల మేర్పడెనుగాని, ధనములేమిం జేసి, ఈ భారమును శ్రీ చంద్రమౌళీశ్వరుని యందేయుంచి శ్రీ వారు రెంటపాళ్ల అగ్రహారములో మకాంచేసి యుండగా ఒకనాఁడు శ్రీవారి సన్నిధికేగి, శతకము రచించితి, నచ్చు కూర్పింప శ్రీ వారనుగ్రహింపవలె నని ప్రార్థింప మఱుక్షణమున యచ్చొత్తించుటకగు మూల్యము నొసంగిరి. శ్రీ వారి యనుగ్రహ విశేషమున, నేను నేర్చినకవితను నేఁటికి సార్థకపఱచుకొంటిఁగదా? యని మనంబున సంతసించుచు, ఈ శతకమును శ్రీమత్పుష్పగిరి జగద్గురు శంకరాచార్య స్వామివారికిఁ గృతినొసంగి, ఈ పీఠములో స్వామివారి సన్నిధిని ఈ శతకము నర్పణచేయుచున్నాఁడ.

శ్రీగురుచరణారవిందాభ్యాం నమః. హరిః ఓం. ఓం.

ఇట్లు,
గ్రంథకర్త
"కావ్య విశారద"
శంకరమంచి రామకృష్ణ శర్మ.



శ్రీమత్పుష్పగిరి

చంద్రమౌళీశ్వర శతకము



శా॥ శ్రీ రాజిల్ల సమస్త చేతనులకున్ ♦ స్వీయ ప్రసన్నాననో
దారత్వం బెలర్పంగఁ జూచుచు విమలత ♦ త్త్వార్థంబు బోధించు నా
చారంబుం దలంచి పుష్పగిరి వా ♦ సంబుండి వెల్గొందు నోం
కారాకార! నమస్కరించెద శుభాం ♦ గా! చంద్రమౌళీశ్వరా॥ 1

మ॥ సరసామోద విచిత్రకల్పనలతో ♦ సత్కావ్యరాజిన్ గవి
శ్వరు లెందందు రచించియుండుటను సం ♦ భావించి పల్మారు న
న్నా పుణ్యాంబిలవారిదే యనుచు స ♦ ద్భక్తిన్ రచింతున్ శ్రితా
దస్సిపై శతకంబు శక్తిమెయి దా ♦ తా! చంద్ర॥ మౌ॥ 2

మ॥ ఘన సాహిత్యము సున్న; వృద్ధజన సాం ♦ గత్యంబు పూజ్యంబు; సా
ధనసంపత్తి వలశక్తి; తెల్వి నహి; శ్ర ♦ ద్ధాభక్తి శూన్యంబు; యు
క్తి నియుక్తాకులు బండిగల్లు; లయినన్ ♦ గీర్తించుమన్నాఁడఁ గా
దనఁగాఁ బోక యశంబుఁ గూర్పు మనఘా ♦ త్మా! చంద్ర॥ 3

మ॥ అరయన్ నా కవితాకుమారి తగుమో ♦ హంబేర్పడన్ జేయు సుం
దరియా గదు. విచిత్రనూతన చమ ♦ త్కారంబులం జూపు నే
ర్పరియా కా, దెటులొద్దఁ జేర్తు నని లో ♦ పం బెంచఁగాఁ బోకు మం
దరునుగ్రాంతలు జాణలౌదురె మహా ♦ త్మా! చంద్ర మౌ॥

మ॥ శిరమందెక్కెను నొక్క పద్మముఖి గా ♦ జేసెన్ శరీరంబు నం
దఱి భాగంబున నొక్క కాంత యిపుడీ ♦ యజ్ఞాక్షి కేమిత్తునో
చరయన్ భాగము చెప్పకోర్కుల వృథా ♦ యాచింపదీకన్య నీ
చరణాబ్జంబులఁ గొల్చి తృప్తిఁగను నీ ♦ శా! చంద్ర మౌ॥ 5

శా॥ మీ కారుణ్యము గాన కాలమున నన్ ♦ మీ? మిత్రుఁడే శత్రుఁడౌ
మీ కారుణ్య[illegible]త వచ్చెఁ బే ♦ ర్మిన్, మిత్రుఁడౌ, కేకయే
కాకంబౌ, సుకరంబు [illegible], నా ♦ గంధేభమే దోమయౌ,
శ్రీ కారుణ్య కటాక్ష దివ్య[illegible]నా ♦ శీ! చంద్ర॥ 6

మ॥ అసురాన్వితుఁ మదో[illegible] ♦ ధావేశ నిత్యుండవై
వసుధన్ దేరుగ, నాల్గు వేదములు ♦ శ్వాసోచ్ఛ్వాసంగాఁ జేసి యు
ల్ల సువర్ణోద్భవ ధరంబు పిల్చినను నీ ♦ లందాల్పుఁగా నీవు! నా
కసదే నీదు ప్రశస్తిఁ జాటుటకు భ ♦ ర్గా! చంద్ర॥ 7

మ॥ తొలిజన్మార్జిత పుణ్యపాపములఁ బ్రా ♦ ధాన్యాత్మతన్ నాపగల్
తొలఁగింపంగను శక్యమే సకల [illegible] ♦ మున్ గాని సజ్ఞానశ్రీ ఫ
ధల నిక్కంబుగఁ [illegible]కిన శుభ సత్ ♦ పాదద్వయాంచింతనా
కలనన్ గాంచుటకుంతెఁగాక [illegible]తర ♦ త్నా! చంద్ర॥ 8

మ॥ తనువుల్ నిత్య[illegible]చు నెంచుచుం గళ ♦ త్ర భ్రాతృ పుత్రాది బం
ధనముల్ శాశ్వత[illegible]చు భ్రాంతిబడి ని ♦ త్యాంబున్ క్షణం బేస నీ
ఘ [illegible] సేయకి వృథా ♦ కార్యంబులన్ జేయు దు
ర్జనులన్ బ్రోవఁగ [illegible]భారమగు నీ ♦ [illegible]! చంద్ర॥ 9

మ॥ నిరతంబున్ సుఖ[illegible] గోరెదరుగా ♦ సీ స్వప్నమున్నైన నె
వ్వరు కష్టంబును గోరఁబోవ రయినన్ ♦ ప్రారబ్ధ కర్మానుజా
త గుణా[illegible] ♦ [illegible] బూనియున్నట్టి చోఁ
దరమా? మీరెచనంగ నెవ్వఁడెటి బ్రాఁ ♦ తన్ చంద్ర॥ 10

శా॥ అంతన్ నిండి వెలుంగు మూర్తివగు నీ ♦ వా చందమున్ మార్చుచున్
వింతైదోఁచెడు పెక్కువేసముల నీ ♦ వే వేతు వాక్కొక్కచోఁ
జింతింపంగ మహాద్భుతంబగును నీ ♦ సిద్ధాంత మిప్పట్టి ని
భ్రాంతిన్ బొందఁగఁ జేయుచుండెఁగద, దే ♦ వా! చంద్ర॥ 11

మ॥ క్షమఁజూపించెడుభంగి గప్పుచును నా ♦ శా పాశ సంకీర్ణ బం
ధముచేఁ గట్టెద, వంతమాత్రమునకే ♦ తబ్బిబ్బులై మానవుల్
భ్రమలన్ జిక్కుచు వ్యర్థులయ్యెదరు దూ ♦ రం బెంచఁగాఁ బోకనీ
క్రమమే పాటిదొ దోఁచకుండెఁగద; శ్రీ ♦ రా! చంద్ర॥ 12

శా॥ బోళాశంకరుఁడంచు భక్తతతి సం ♦ బోధించుటన్ జేసి నా
మేలీవెంచెదనంచు నమ్మితిని నా ♦ మీ? నేఁటికిరీతిగా
వేళాకోళము సేయుటే తెఱుఁగ న ♦ వే కార్యముంబూన నా
కేలాగ్గుదును? చిత్తశుద్ధి "హితమే ♦ ది" చంద్ర॥ 13

మ॥ విపరీతంబుగఁ గల్గఁజేసి తృటిలో ♦ వేవేలు దుర్వాంఛలన్
ప్రపఁచ నాస్తికపంథ జూపుగదా ♦ కేల్మోడ్చినన్ దానికే
యుపమల్ దోఁపవు నాకు ముందుగతి ఎ ♦ ట్లో చెప్పగాఁలేను నా
చపలత్వంబెటు తగ్గునో దెలుపు మీ ♦ శా! చంద్ర॥ 14

మ॥ తలఁపైనుంచుచు మాయ దానిదగు మి ♦ థ్యాస్వాప సంసారముం
దంపున్ బూనవు దానిడించఁగల సం ♦ ధానంబు రూపింప నీ
తలఁపేమో దెలియంగరాదు, వ్యతిరి ♦ క్తంబైన స్నేహంబుతోఁ
గలతన్ బెట్టుట మేలె, భక్తజన ర ♦ క్షా! చంద్ర॥ 15

మ॥ సిరియెట్లో సమకూఱుచుండిన నుదా ♦ సీనత్వముం జెందుచా
సిరి చేహత్తెను దారిఁ బోమఱచి లో ♦ సిగ్గేమి లేకుండ దు
ర్భర గర్వంబున మిన్నుఁజూచెదరు పా ♦ త్రాపాత్రతల్ విడి లో
భరతిన్ జిక్కి సిరుల్ తిరంబనుచు దే ♦ వా! చంద్ర॥ 16

మ॥ ఘన కార్యాచరణాభిలాషులయి, భి ♦ క్షాందేహి యంచాశలోఁ
జని, చేసాఁచిన, వారి యోగ్యతల నెం ♦ చన్ బోక, సన్మార్గదా
ఘనునిం జేసి [illegible] కొంచి, పలు పో ♦ కల్ బోవఁగా నుంకురా
ధనగర్వంబునఁ గన్నుఁ గానక, సనం ♦ తా! చంద్ర॥ 17

మ॥ ధనధాన్యంబులఁ బొందఁ గోరుదురు, వి ♦ ద్యాధిక్యతన్ గోరుదురున్
ఘనసౌభాగ్యము చేతఁ [illegible] ♦ జ్ఞానప్రౌఢిమన్ గోరుదురున్
తనయారోగ్యత గల్గఁ గోరుదురు [illegible] ♦ తన్నిబ్బట్టె సాటివా
రిని౯ బాటింపఁగఁ జూడరెవ్వరు [illegible] ♦ శ్రీ! చంద్ర॥ 18

మ॥ భువినెల్లో లభియింపఁ [illegible] ♦ పూర్ణాధికారంబు, సా
ధనమైనట్టుల, వారి శక్తి [illegible] ♦ [illegible]ంపుచున్ మించి తా
మవివేకంబున సాటివారలకు, నా ♦ యాసంబుఁ గల్గించు మా
నవకోటిన్ బరికింప, వింతయగు, స ♦ న్మా! చంద్ర॥ 19

మ॥ తలఁపన్ దాఁటిని దెవ్వ వాని తలపైఁ ♦ దన్నున్ సమగ్రాక్రోం
డిలపైనుండెడి వా, [illegible]మార్గమును, నెం ♦ చేవిన్ విచారింపకే
తలకున్ మించెడు [illegible] ప్రాణమున మా ♦ త్సర్యంబు చేమాత్రతన్
మెలఁగన్ జూచెడు [illegible] కేమిగతి; సా ♦ మీ! చంద్ర॥ 20

మ॥ తలఁచుంజాలక నీదు మహిమలన్ ♦ ధ్యానింప కేవేళలన్
వెలిగానుండెడు [illegible] బాధములు, భా ♦ విపన్ శుభోపేత వృ
ద్ధులు [illegible] గొందెదరుగా ♦ [illegible] ద్వేగ భీమాత్మక
జ్వలనోద్భూత [illegible] ఘోరం [illegible] రకము దే ♦ వా! చంద్ర॥ 21

మ॥ క్షణమైనన్ భవదీయ [illegible] నామము స్మరిం ♦ చన్ లేని పాపాత్ములన్
గనకుండన్ సతతంబు [illegible] ♦ కథల్ వేడుగా థావలిన్
వినకుండన్ నిను దూ[illegible]తులన్ ♦ వీక్షింపకే త్వత్పదా
ర్చనఁ గావించెడు దారిఁ జూపుము [illegible] ♦ శ! చంద్ర॥ 22

శా॥ ఏరూపంబు విశేష సౌఖ్యకరమో? ♦ యెద్దానికంటెన్ శుభం
బౌ రూపాకృతి లేదొ? యేది సతతో ♦ ద్యత్సద్గుణోదారమో?
యేరూపున్ గనఁగా, మునుల్ దలఁతురో? ♦ యిష్టార్థముల్ దీఱ నా
కా రూపంబును జూపుమా? దయ, నుమే ♦ శా! చంద్ర॥ 23

శా॥ ఆరాధ్యుండవు; పుణ్యశీలుఁడవు ని ♦ త్యానంద నిష్కామ ని
ర్వైరాయత్తుఁడ, వాదిమూర్తి వగుటన్ ♦ బల్మారు సద్భక్తి ని
న్నారాధింపుచునుండఁ గ్రూరమతి నా ♦ కాధారమున్ జూపుచున్
జేరన్ దీయవదేల? ఇంత చలమా? ♦ శ్రీ చంద్ర॥ 24

మ॥ తెమిపుల్ పూచి ఫలించి, కాలగతి వ్య ♦ ర్థంబై ధరన్ గూలు, న
ట్టిరయుంగాఁ దనువెల్ల భాగ్యముల న ♦ వ్యానందమున్ జెందుచు
న్న; రహిన్ బాయుఁడెకాలునన్, సుఖములె ♦ న్నంబోక, నాకట్టి య
స్థిర దేహంబు, తెఱంగు దారిఁ జెపుమా? శ్రీ చంద్ర॥ 25

మ॥ నరభక్తాఘభుజంగ గారుడము, వి ♦ శ్వస్తుత్యమున్, సర్వసం
భరితామోద హితప్రచార నిజ సౌ ♦ భాగ్యపరిపూర్ణంబు శ్రీ
గిరికన్యా హృదయాబ్జరంజనము, సా ♦ క్షీభూత నిర్మోహ సుం
దరమౌ రూపము నే భజించెదను దా ♦ తా! చంద్ర॥ 26

మ॥ ఘనకామాంధతఁ బాపు నంజనము, మోక్ష ♦ జ్ఞానసంసిద్ధ పా
వన కైవల్య సుసాధనంబు బహుపా ♦ పవ్రాత బాహుళ్య సం
జనితోగ్రజ్వలనాతిభక్షిత జగ ♦ త్సంజీవనైకౌషధం
బన "బంచాక్షరి" నామకౌషధము సు ♦ మ్మా! చంద్ర॥ 27

మ॥ కన లోతింతనరా కగాధముగుచున్ ♦ గాన్పించు సంసార వా
ర్థిని నిర్భీతిగఁ దాటనెంచి, కడకున్ ♦ ధీరత్వమున్ బాసి నాఁ
డను; పాపాత్ముఁడనంచుఁ గ్రోధమున నీ ♦ డంబోక నాకున్న యా
ర్తిని బాపంగను మ్రొక్కుచుంటిని గప ♦ ర్దీ! చంద్ర॥ 28

శా॥ వైరంబేటికటంటి, హెచ్చుఫలముల్ ♦ వాంఛింపలేదంటి, నా
నేరంబుల్ భరియించుమంటి, నెపుడున్ ♦ నీవాడనేసంటి, స
త్కారుణ్యంబును బూనుమంటి; హితమున్ ♦ గావింపరమ్మంటి; నా
ధారంబీవె యటంటిఁ, బ్రోచుట కనం ♦ తా! చంద్ర॥ 29

శా॥ అమ్నాయంచును బిల్వపుత్రిలు విదే ♦ హప్రాప్తియున్ జెందఁగా
నమ్నాయంచును బిల్వ, దత్తునిగ, న ♦ న్నత్యంతమున్ బెంప, నే
నమ్నాయంచును బిల్వ లేదెపుడు పా ♦ పాత్ముండనుంగాన; నా
కమ్నాయంచును బిల్వ నాకఁడుము; దా ♦ తా! చంద్ర॥ 30

శా॥ చాలంగా భజియింతు మే మెపుడు, నీ ♦ చారిత్రముల్ సర్వదా
వాలింపంగను కోరుచుంటిని, మదీ ♦ యప్రార్థనల్, కోటగో
పాలాభిఖ్య తనూజ, "వేంకటవరాం ♦ బన్," పత్నిగాఁగొంటి; నే
బాలింపన్ దగు, మమ్ము నిర్వురను, దే ♦ వా! చంద్ర॥ 31

మ॥ హర! శంభో! శివ! పార్వతీశ! గిరిశా ♦ సా! యంచుఁ దామర్ధులై
దరికిన్ జేరఁదలంచు భక్తులిడు బా ♦ ధల్ తప్పకోనొంచి; దు
ర్భర ఘోరాఘ! శ్మశానవాటికల జే ♦ రంజూతువే గాని నీ
వరయం జాలవు, వారు వెంటఁబడు టా ♦ ర్యా! చంద్ర॥ 32

మ॥ ధర సృష్టింప నొకండు బెంపనొక డం ♦ తఁ జంప వేఱొక్కఁడౌ
పరణిన్ వింటినిగాని నిర్మలమతిన్ ♦ సత్యంబుదర్శింప, నే
ర్పరివై సర్వము నామభేదముల జ ♦ ర్పంజూచు సిద్ధాంత మే
నెఱుఁగంగల్గితి నిష్ఠఁ జింతయగు స్వా ♦ మీ! చంద్ర॥ 33

మ॥ ధరపైనొక్కని భోగభాగ్యయుతుఁగా ♦ దౌర్భాగ్యుఁగా నొక్కనిన్
మఱికి సన్మార్గునిగాఁగ నొక్కరుని దు ♦ ర్మార్గుండుఁగా నొక్కనిన్
బోరి పుట్టింపఁగనేల, తండ్రికి సమా ♦ నుల్ గాదొకో బిడ్డలం
దఱు; నీ వర్తన, పక్షపాతమనఁబో ♦ దా! చంద్ర॥ 34

మ॥ తిరుగన్ బోర్లగ వేదముల్ జదివినన్ ♦ దేశాధి దేశంబులే
సరివిన్ దాన మొసంగినన్ శతసహ ♦ స్రంబుల్ మఘంబుల్ మనో
ధరితంబౌనటు లాచరించినను నీ ♦ ప్రాపందఁ గా లేనిచో
స్థిర సంసిద్ధిని బొందనేరఁడుగదా; ♦ శ్రీ చంద్ర॥ 35

మ॥ మఱవన్ బోక యహింసయే పరమ ధ ♦ ర్మంబంచు జీవాళి కె
వ్వరికే హింసయొనర్పఁబోక హితమొ ♦ ప్పన్ మేలుగావించుచున్
దిరుగన్ నేర్చినవాఁడె ముక్తి పరుఁడు ♦ ద్దేశించి వేఱొందు సం
సరణంబుల్ సలుపంగ నేల భవభం ♦ గా! చంద్ర॥ 36

శా॥ ఆఁగన్ నేర్చునె మృత్యు వెవ్వరికి ను ♦ ద్ధాంతంబులందుండినన్
దాఁగన్ నేర్చునె పాపకృత్యములు గు ♦ ప్తంబౌనటుల్ సల్పినన్
సాగన్ నేర్చునె పాపకర్ములవా ♦ చా డంబరంబుల్ సదా
రాగద్వేష వివర్జితా! ప్రణవమా ♦ ర్గా! చంద్ర॥ 37

శా॥ దక్షుండింపుగ యాగమున్ సలుపుచున్ ♦ దాక్షాయణిన్ బిల్వకే
కక్షంబూనఁగ నామె ప్రేమమయి నేఁ ♦ గన్, వాఁడు దూఱంగఁ బ్ర
త్యక్షంబందున వాని కుత్తుకను గో ♦ యన్ ఘోరమౌ, వీరభ
ద్రా! క్షుద్రాకృతిఁ దాల్చి పొల్చితివిగా ♦ దా! చంద్ర॥ 38

శా॥ ఆదిన్ సృష్టికిఁ గారణుండెవఁడు బ్ర ♦ హ్మాండస్థ లోకంబులన్
వేదాంగంబుల వేదమూలముల, నే ♦ వేద్యుండు గల్పించె, నా
పై దేదీప్యత వెల్గునెద్ది? ధరకే ♦ ప్రాజ్ఞుండు మూలంబౌ యా
యాథార్థ్యంబగు, మూర్తి నీవెగద! యా ♦ ర్యా! చంద్ర॥ 39

శా॥ ఓ రాజీవదళాయతాక్ష! వరదా! ♦ యో నిర్వికారప్రభో
యో రాజన్మణిభూషితాంఘ్రియుగళా, ♦ యో దీనమందార, యో
శ్రీరామప్రియనామ సారగుణ, యో ♦ శృంగార గానప్రియా
గౌరీనాయకయంచుఁ బిల్చెద శుభాం ♦ గా! చంద్ర॥ 40

మ॥ శివ! శంభో! గిరిజాపతీ! శుభద! దా ♦ క్షిణ్యైక భావాన్వితా!
భవ! గంగాధర! శూలపాణి! హర! సౌ ♦ భాగ్యప్రదా! శంకరా!
ధవళాంగా! భవదంఘ్రులన్ గొలుతు నీ ♦ దాసానదాసుండ నా
భవబాధంబులఁ ద్రెంపుమా త్వరగ, దే ♦ వా! చంద్ర॥ 41

మ॥ అల నీ నీలగళంబు సర్వవరహా ♦ రాంచన్మహాదక్ష ము
జ్వల వైశ్వానర ఘోర హేతిచయ రా ♦ జన్నేత్రమున్ జూచి భీ
తిల; సంసార దవానలప్రథిత దీ ♦ ప్తిం జూచి భీతిల్లెదన్
గలఁతన్ బెట్టక నా భయంబుడుపు వే ♦ గన్ చంద్ర॥ 42

మ॥ పరగన్ బార్థునిపై; శశాంకునిపయిన్, ♦ భల్లాణుపైఁ గిలిపై
సిరియాల్ భూపతిపై; నుపా జనకుపై ♦ శ్రీ గౌరిపై గంగపైఁ
బరమానందముతోడఁ జూపిన దయా ♦ భావంబులోఁ గొంత పా
మరుఁడన్ నాపయిఁ జూపవేఁడెద మహా ♦ త్మా! చంద్ర॥ 43

శా॥ పడియుండన్ బెనుకొండగాక యొకకొం ♦ పా; నీకిలన్ లేదుగా
మెడకున్ దాల్పఁగఁ బాముగాక మరి సొ ♦ మ్మేలేద; యుత్సాహివై
గడుపన్ ఘోర శ్మశానవాటికయె ద ♦ క్కన్ భూములే లేవ; యె
క్కడి యానందము నీకు నిల్లు దిరుగం ♦ గా! చంద్ర॥ 44

మ॥ క్రిమతుల్ దుర్మతముల్, విశేషముగ లో ♦ కంబంసు వ్యాపించి స
క్రమమద్వైత మతప్రచార మిల ది ♦ గ్గన్ శంకరాచార్య వే
షముతో ధాత్రిని బుట్టి షణ్మతములన్ ♦ శాసించి యామీద భ
గ్న మతోద్ధారణ సేయలేద భవభం ♦ గా! చంద్ర॥ 45

మ॥ సిరులిమ్మంటిన భూమినాయకునిగా ♦ జేయంగ రమ్మంటినా
కరులం గోరితినా; హయంబులను వే ♦ గం దెచ్చి యిమ్మంటినా
వరసాగ్రేసర; యేల యోచనలు యే ♦ చందంబుగానైన నీ
చరణాబ్జంబులఁ జేర్చు చాలును గిరీ ♦ శా! చంద్ర॥ 46

శా॥ ఔరా! నీదయ రాదుగా; సదయ ని ♦ న్స్మరించుచున్నాఁడగా
భారంబాయెన నన్నుఁ బ్రోచుటకు, నీ ♦ భక్తుండఁ గాకుంటినా
ఔరౌరా! దయఁజూడ సర్వజ్ఞుఁడను గా ♦ నా? ఈ పరాకేలరా
రారా; కక్షత మానురా; శుభవిచా ♦ రా! చంద్ర॥ 47

మ॥ మరియాదన్ దలపోసినన్ దగిన స ♦ న్మానంబు లేదాయెఁగా
పరసత్వంబు దలంచినన్ గగుణ నీ ♦ సంబైన రాదాయెఁగా
పరువున్ జూచిన లాభముండదిక నా ♦ ప్రజ్ఞాధురీణత్వ మీ
వెఱుఁగంజాలుదువే వచింపఁ బనిలే ♦ దే; చంద్ర॥ 48

మ॥ అరరే పాటలఁ జింతకాయ లిల నొ ♦ ప్పైనన్ వడిన్ రాలునా
కఱకుంగత్తుల రాలదెబ్బలను గా ♦ కన్ నిన్ను నే భక్తి త
త్పరతన్ వేఁడిన లాభమేమి యును నోఁ ♦ పన్ లేద యిప్పట్ల ని
ష్ఠురముల్ బల్కెద నేమిచేసినను దా ♦ సున్; చంద్ర॥ 49

మ॥ మరియాదన్ గనిపెట్టి భక్తిమెయి నీ ♦ మంచొప్పఁ బూజించినన్
బరమానందముతోడ నీపద సే ♦ వల్ జేసినన్ నిత్యమున్
సరకుం జేయకయుండు నీవు కుటిలా ♦ చారంబు నే మెత్తునా
సరిలే మంచికి మంచియుండ దెపుడీ ♦ శా! చంద్ర॥ 50

శా॥ నే నాలింపనటంచు నెంచకు సుమీ ♦ నీగుట్టు నీమట్టు; నా
తో నా బింకములాడఁ జూచుటయు నం ♦ తున్ బొంతు లేకుండఁగా
గానీ మాతును నీవు గెల్చెదవొ? గా ♦ కన్నేను నిన్గెల్తునో
కానన్ వచ్చు; నిమేషముందు భవభం ♦ గా! చంద్ర॥ 51

మ॥ తనువున్ వీడఁగఁ దండ్రి గుండగముచే ♦ దాక్షాయణీదేవి, నీ
వనురాగంబున నా సతీమణిని బా ♦ యన్ లేక జన్మాంతరం
బున నేనిన్; జతగూడు వాంఛను దపం ♦ బున్ జేయవే యద్రిగా
యని నీవెంచవు, లోకులందఱును నా ♦ ర్యా! చంద్ర॥ 52

మ॥ అనురాగంబునఁ బిల్చి పిల్లనిడి యా ♦ త్మానందమున్ గూర్చు ద
క్షుని సంబంధము నెంచకుండ నుది నీ ♦ సున్ బూని యవ్వానిఁ జం
పిన నీ మార్గముఁ జూడ ఘోరమగుఁగా ♦ విశ్వాసరాహిత్య వం
చన చిత్తుండవికెంతకైనఁ దగుదీ ♦ శా! చంద్ర॥ 53

మ॥ అరరే స్వల్పపుబుద్ధి కాసియెడ నీ ♦ వా వేశ్య పిన్నంటిలో
సరసంబాసనుచుఁ గ్రహించదవె? ఆ ♦ చంటీశ్వరాభిఖ్య నిం
పరయున్ దాల్చితివె; యిట్టి పిచ్చితన మెం ♦ దైనన్ మునుపెవింటిమే
సరినీకయ్యది చెల్లెఁగాక జగదీ ♦ శా! చంద్ర॥ 54

మ॥ మును భస్మాసురుఁ డీశ్వరాసంగిన వరం ♦ బున్ దాఁ బరీక్షించు నా
హాను నీ చెంతకు వచ్చినప్పుడెటు లా ♦ హాకారముల్ బెట్టు చా
ర్చిని బర్వెత్తితొ; యెల్లవారిలకు స ♦ ల్లె యుండుసంచక్కటా
గసలేకుంటివిగాదె; యింతటి పరా ♦ కా! చంద్ర॥ 55

మ॥ అరయన్ ఘోరపిశాచ సంఘములె గా ♦ దా! వల్లకాటన్ సదా
దిరుగఁ జూచుట ఆ పిశాచముల కెం ♦ దే నుంచునా జాలి ని
చరితంబట్టిదె గాన జాలిపడు నా ♦ చారంబు నీకుండదం
చెఱుఁగన్ జాలక మోసపోతి భరమా ♦ యెన్ చంద్ర॥ 56

మ॥ అరయన్ వేఱొక పాత్యమేల ఘనమో ♦ హాంధుండ వీవౌటకున్
శిరమం దొక్క సఖీలలామ నిడుచున్ ♦ సిగ్గించు లేకుండఁగా
సతిదేహంబు మఱొక్క కాంత కిడుటే ♦ యాదృశ్యమయ్యెన్ నిరం
తర మోహాంధుల సమ్మరాదసఁగ వా ♦ దా! చంద్ర॥ 57

మ॥ అకటా నీకిఁక నైన నాయెడను నె ♦ య్యంబెంచి రాకున్నచో
సకలానంద విలాసమూర్తి వనుటల్ ♦ సత్యంబుగాదంచు నే
ప్రకటింతున్ జగమందు నన్నెదు లా ♦ భంబుండదా మీఁద దా
చక; మున్ముందుగఁ జెప్పుచుంటిని హేమ ♦ శా! చంద్ర॥ 58

మ॥ ఎఱుఁగన్ జాలక పుణ్యపాపముల నా ♦ యిష్టానుసారంబుగా
దురహంకారత వాఁగుచుంటి నతిగా ♦ ద్రోహుండనై నైతి నా
పరుషోక్తుల్ దలపోయకుండ దయ నా ♦ పైనుంచుమా; పుత్రునిన్
బెరిమన్ జూచెడు దండ్రిరీతి సుగుణా ♦ శ్రీ! చంద్ర॥ 59

మ॥ నినుదూషింపఁగనేల కర్మఫల మొం ♦ తేఁ బట్టి బాధించుటన్
నను రక్షింపఁ దలంపవైతి విటు ల ♦ న్నా! కాసిచో; నాపయిన్
గనరుణ్ జెందవు నేనెఱుంగఁగనుగ ♦ కర్మానుసారంబుగా
జనుగా బుద్ధియు నేర్కైన జగదీ ♦ శా! చంద్ర॥ 60

మ॥ నిను సద్భక్తి సదా స్మరించుచును ని ♦ న్నే నమ్మి నాతండ్రిగా
జను నాకెంతయు నిన్ను దూఱుతలఁపే ♦ చందాన కేకెత్తుటన్
గన నా కర్మఫలంబు చేతనె సుమీ ♦ గాకున్నఁ బల్లెత్తు మా
టనఁగాఁ జాలుదునే తలంపనొకొ యీ ♦ ర్యా! చంద్ర॥ 61
73

మ॥ నిను దూషించిన పాపినేనగుట ము ♦ న్నిఁక పంగని వాత్మలోఁ
గనలేకుండుట నైజమేయగును లో ♦ కంబందు నెందేని ది
ట్టిన దీవించుట లుండబోదయినఁ దా ♦ క్షీ వానిఁ బాటించి వం
చనఁ గావించుట గూడదండ్రు గదః ఈ ♦ శా! చంద్ర॥ 62

మ॥ తనయుం డాగ్రహశీలుఁడై శోలుతయు ♦ క్తాయుక్తముల్ వీడి వం
చన కార్యంబులొనర్చి యాపయిని ప ♦ శ్చాత్తాపముం జెందినన్
ఘనులౌ దండ్రులు సైఁపఁబోక మది దీ ♦ ర్ఘక్రోధులై కినుక, వా
సిని బోనాడుదురే? యటించ హితమా ♦ నే చంద్ర॥ 63

మ॥ అనుకూలంబుగఁ బెట్టువాఁడు తనవాఁ ♦ డైయుండు వోఁ బంక్తిలోఁ
దినువాఁ డెచ్చటఁ గూర్చున్న ఫలసి ♦ ద్ధిం బొందుసుమ్మన్న మా
టను దాసేప్సిత దాతవౌచుఁ బ్రతిచో ♦ టన్నిండి వెల్గొంద భో
క్తను నాకుండెనె లోపమొంద ఖన దా ♦ తా! చంద్ర॥ 64

మ॥ ఇరువుర్ జూడఁగ వెండికొండయును పై ♦ రేగాని నీవెప్పుడున్
దిరుగన్ జూచుట వల్లకాటనుగదా ♦ దీనుండవైనట్టు లా
వరుసన్ జూచినఁ దప్పనేరదిలపైఁ ♦ బ్రారబ్ధ కర్మంబనే
చరితార్థంబు యథార్థమయ్యెఁ బరమే ♦ శా! చంద్ర॥ 65

మ॥ ధనదుం డర్మిలిఁ గూర్చుమిత్రుఁడయినన్ ♦ దౌర్భాగ్యచందంబుగా
ననయం బొక్క కపాలమందుఁ గద నీ ♦ వర్థింపఁగాఁ జూతు వం
దున స్పష్టంబగుచుండెఁ గాదె ఘన వి ♦ త్తుల్ గల్గినన్ బ్రాప్తికిం
దున వ్యాఘాతము గల్గఁ బోదనెడు నీ ♦ తుల్ చంద్ర॥ 66

శా॥ వీరశ్రేష్ఠ! అహామయా! శుభకరా! ♦ విశ్వప్రకాశాత్మకా!
పారావార గభీర! పుణ్యచరితా! ♦ పాపౌఘ విచ్ఛేదనా!
గౌరీ మానస చోర! భక్తవరదా! ♦ గంగామనోనాయకా!
కారుణ్యాకర! భోగిభూషణ! శుభాం ♦ గా! చంద్ర॥ 67

మ॥ ఓ కారుణ్యదయాంబుధీ; హరసఖా; ♦ ఓ దీనసంరక్షకా
ఓ కాలాంతక; ఓ జగత్త్రయగురూ; ♦ ఓ నిర్వికారప్రభో;
ఓ కాత్యాయనినాథ; దేవనుత శం ♦ భో! నన్ను రక్షింపఁగా
నీకన్నన్ మఱి దిక్కు లేదెచటఁ దం ♦ డ్రి! చంద్ర॥ 68

మ॥ అనఘా నామొఱ నీ చెవింబడుట లే ♦ దా? దని నారణ్య రో
దనముఁ జేయఁదలంచినావొ; చెవి చెం ♦ తం జేరె నేనాగు లిం
త నిరాశన్ గలిగింపఁ జూతువె సుహృ ♦ ద్భావంబు లేదా యెనా
ఘనవా ప్రీతిని జూపలేకను పరా ♦ కా; చంద్ర॥ 69

మ॥ కన నీవాహన మెద్దు; నీ సతిది వ్యా ♦ ఘ్రంబాట సవ్వాని కా
ప్పిన నైజాంతర మత్సరంబునన యే ♦ వేళన్ విరోధించునో
యను భ్రాంతిన్ గనిపెట్టి యుండుటను దా ♦ నాభీష్టముల్ దీర్చు కా
ర్య నిరూఢిన్ మఱపొందినావ; గుణ ధు ♦ ర్యా! చంద్ర॥ 70

మ॥ శివపంచాక్షరి ఘోరపాతకములన్ ♦ జెండాడుటన్ జేసి; నే
శివ; శంభో; గిరిజాపతీ; హరహరా ♦ శ్రీపుష్పశైలేశ్వరా
భవబంధా; యని పిల్చుచుండెదను లో ♦ పంబెందు రాకుండఁగా
వదె; రావే; కృపజూడవే; శుభము లీ ♦ వా? చంద్ర॥ 71

మ॥ తలిదండ్రాదులె క్రూరులౌచు విషముం ♦ ద్రావింపఁగాఁ ద్రాగు బి
డ్డలనుం జూచియుఁ గాదటంచుఁ బరుల ♦ ప్రహ్లాదుత్తుకే ధాత్రిలోఁ
గలుషంబూనియు నీవె నాపయునటుల్ ♦ సౌభాగ్యంబు జూపించుచోఁ
గలదే? నాకు శరణ్యమెంగునను; శుభాం ♦ గా! చంద్ర॥ 72

శా॥ శ్రీమత్కోటిశ మదాంశలం గలుప లో ♦ పింపంగ దీక్షాగతిన్
శ్రీమద్దివ్య సుభాంఘ్రియుగ్మముల సం ♦ సేవించుచో ప్రీతి, నీ
వే మోహంబిడుచుండఁగా భయమింకే ♦ దీ; నాకు! నేనెటికో
స్వామీ! యన్నలఁ గోరఁగానగునా ♦ శ్రీ, చంద్ర। 73

మ॥ నిరతంబేదినము చెప్పగా నిన్నెదే ♦ నింపించి నాచిత్తమున్
ద్రిఁయుగాకుంటివి స్వప్నకాలమునయున్ ♦ ధ్యానింపఁగా నాకు నా
కదనిన్ జేయుట, నిఖిలాసనములో? నా ♦ కర్మంబొ? యేమైన, నీ
మహగుం జేరితిఁ బోవఁదప్పునె మహా ♦ త్మా! చంద్ర॥ 74

మ॥ ఎఱుఁగంజాలక యొట్టిపాముగలదో ♦ యొప్పుంగో నన్ను విం
త రహస్యంబున మానసాంతముఁ బరనిం ♦ దన్ జేయుచున్ సర్వదా
తిరుగన్ జూచెడి మానవాధముల శ ♦ క్తిన్ జూడగా నల్పమై
స్థిరసంసిద్ధినిఁ బొందనేరను గదా ♦ శ్రీ చంద్ర॥ 75

మ॥ అరయన్ సజ్జననింద, దుర్వ్యషయ సౌ ♦ ఖ్యంబుల్ గఁగందోచి నే
ర్పరినై యాత్మ నుపన్యసించిన మహా ♦ భద్రంబు సంసిద్ధిచే
కుతూ, గాఁదే విషయానుషక్తుఁడయి లో ♦ కుల్ మెచ్చ జాడెంబు ల
క్షరమైఁ దేర్చిన మాకిన్నెందునాకా? భ ♦ ర్గా! చంద్ర॥ 76

మ॥ పరగన్ భక్తజనప్రియమ్ము లొనగూ ♦ ర్పంజాలు కారుణ్య సం
భరితాత్ముండవు, నీవుగాన; హితమౌ ♦ ప్పన్ భక్తి సేవింప ని
ష్ఠురభావంబున నేలగన్గొనద వీ ♦ సుంబూని నామీఁద నిం
త రసాభాసమొనర్పఁగాఁ దగునె? త్రా ♦ తా! చంద్ర॥ 77

మ॥ నరకంబొక్కటి యున్నదంచువిని లో ♦ నన్ జంకుచున్నాఁడ నీ
వఱకామాట నెఱుంగకేమొరటునై ♦ పాపంబులెన్నెన్నొ దు
ర్భరముల్ జేసితి నేఁడు నేఁగొలుతు నీ ♦ పాదాంబుజద్వంద్వమీ
వరయంగోరగతంబు సాయపడుమ ♦ య్యా! చంద్ర॥ 78

మ॥ భవబంధార్తిశమాఖ్య మంత్రమిది ♦ స్వర్గాదికాభీల భా
త్రవ నిర్మూలన రాజమంత్ర; మతివే ♦ దాంతోక్త సంపూర్ణ వై
భవ మంత్రమ్ము; దురాశచేఁ బొడను తా ♦ పంబార్చుమంత్రంబిలన్
“శివపంచాక్షరి” బీజమంత్రము; గదా! ♦ శ్రీచంద్ర॥ 79

మ॥ ఎఱుకన్ బాసి విశేషపాపములనే ♦ నేపార్గ్రుంగావించి, పం
కర బుద్ధిన్ జరియించుచుంటి మదికా ♦ కాలుండు నాకట్టి దు
ర్భర కష్టంబుల గూర్చునో యనుచు నీ ♦ పాలైతి; రక్షింప, నె
వ్వరుఁగారంచుఁ బరాకుఁ జేయకుము దే ♦ వా! చంద్ర॥ 80

మ॥ వరతృష్ణాపరతంత్రమై; చపలమై ♦ భాసిల్లు నీదేహమున్
బురవీధిన్ జరియించుచుండ, నట పా ♦ పుల్ లోకవిద్రోహులా
గ్గురుచోరుల్ నడయాడుచుంద్రు; రెపుఁడా ♦ క్రూరాత్ములంద్రుంచి నీ
మరుగున్ జొచ్చు విధంబుఁజూపు: పరమా ♦ త్మా! చంద్ర॥ 81

శా॥ కామక్రోధమదాది దుష్టవిమతుల్ ♦ కాలూన నాధారమా
కౌమారంబున; నీషణత్రయములున్ ♦ గాయంబుబాధించుటన్
సామాన్యుల్ భవదీయదాస్య; మకటా ♦ సల్పంగలేరెవ్విధిన్
స్వామీ? ముక్తికిదారియేది? పరమే ♦ శా! చంద్ర॥ 82

మ॥ మరి వార్ధక్యము సర్వకార్యములకున్ ♦ మార్గావరోధంబుగా
భరమై శక్తి నడంచివేయుట; నయో ♦ బాల్యాలికం బేర్పడన్
సరసంబాగతిఁ దోఁచకుండుటను ని ♦ చ్చల్ నీదుదాస్యంబు, నె
వ్వరుఁ గావింపఁగలేరు; నిక్కముగ; శ్రీ [illegible] హా! చంద్ర। 83

మ, కనుచో నిక్కము బాల్యయౌవనము [illegible] ♦ కౌమారవార్ధక్యముల్
మనుజశ్రేణికి మాయచుట్టములుగా ♦ మాత్సర్యభావంబుతో
ననయంబుల్ జనుచుంట; నేర్పునను నీ ♦ ధ్యానంబు గావింప నె
వ్వనికిన్ శక్యము? నివచెప్పు? ఘనభా ♦ వా! చంద్ర॥ 84

మ॥ స్థిరచిత్తంబున నొక్కచోటికి వడిన్ ♦ జేరంగ మాహించు త్రో
వన్, సంకల్పవిహీన చిత్తమునఁ బో ♦ వన్ జూచు చందంబుగా
సరసామోదక మోక్షసాధకక్రియా ♦ సావంద్యుం డైయుండు; నె
వ్వరి; కేలాటి [illegible]లుండవుగ; దే ♦ వా! చంద్ర॥ 85

మ। అరయంగా విషముల్ గ్రహింప [illegible] ♦ హంబే చెముల్ గాని; [illegible]
[illegible] నాభిలాషము [illegible] ♦ [illegible]
జెలుచున్ గాదె; సహస్రజన్మముల; నా ♦ జీవాత్మునిం గాన నా
దరి; నా వాంఛలఁ జేరనీయకు, మనం ♦ తా! చంద్ర॥ 86

మ [illegible] ♦ [illegible]
[illegible]పూర్ణాత్మకులౌచు సగతసముఁ [illegible] ♦ వన్ బోక సౌఖ్యంబులన్
దురపిల్లంగనుబోకఁ గష్టదశ [illegible] ♦ దుర్ [illegible] వైరాగ్య స
ద్గరిమన్ బూనెద; రట్టి సిద్ధి; నిడరా ♦ దా! చంద్ర॥ 87

మ। నినుఁబూజింపఁగ నిన్నుఁజూడఁగను, నీ ♦ నిత్యప్రభావంబు వ
ర్ణనసేయంగను, గేశవాదులకు నై ♦ నట జేతగాదన్న, నా
కనువౌనే? కుజనుండ, ఘోరదురహం ♦ కారుండనై యుంటఁ గా
దనఁగాఁబోక; భరింపఁ దప్ప దనఘా ♦ త్మా! చంద్ర॥ 88

మ॥ తరుణీ పుత్త్ర హితాది బాంధవ బృహ ♦ ద్భారంబుచే డస్సి, యు
స్థిర దేహేంద్రియ భోగజాలయుత హా ♦ ర్ధిన్ దాటఁగా యోగ్యమా
తరణిన్ గానని వాని; కెల్లెడ భవ ♦ త్పాదాబ్జ సంసేవనా
స్మరణంబే; శరణంబుగాదె? పరమే ♦ శా! చంద్ర॥ 89

శా॥ ప్రాతస్స్నానము సేయలేను విధిగా ♦ భస్మంబుఁ బూయంగ నా
చేతన్ గాదు; "షడక్షరీజపము" చే ♦ సిద్ధింగనన్ లేను. సం
ప్రీతిన్ విప్రజనాళికన్నము నే ♦ బెట్టంగలే, నెట్లు స
న్నాతుర్ జేతువొ? నీకు దాసుఁడనుఁడను. శం ♦ భో! చంద్ర॥ 90

మ॥ హర శ్రీ పుష్పగిరీశ సద్గుణగణా ♦ త్మా! పార్వతీనాథ! శం
కర! శంభో! మదనాంతకా! శుభకరా! ♦ గౌరీపతీ! భక్తి చే
కుర, ఈ నా "కవితాకుమారిక" ని ♦ కుర్ గూర్చుచున్నాఁడ, స
త్కరుణన్ జూచి తరింపఁజేయుమిటు? ధా ♦ త్రీశా! చంద్ర॥ 91

స్ర॥ నీ యాధిక్యము నెంచి యుక్తముగ నీ ♦ కీయంగఁ గట్నంబు తే
దాయెన్; చేతను చిల్లిగవ్వయును; రా ♦ ద్ధాంతంబుఁ గావింపకే
వేయూర్లట్టుల నెంచి తృప్తిఁ బడుమున్ ♦ విశ్వాసపాత్రంబుగా
నా, యీ, గూర్చిన పద్యరత్నములఁ గొ ♦ న్మా! చంద్ర॥ 92

మ॥ ధనమందాశయు లేని నాకిచట యా ♦ ధార్థ్యంబుగా నుండ, రం
దున, నల్లుండ్రకు నెంతగా నిడిన సం ♦ తోషింపఁగాఁబోవ రై
నను, నీయోగ్యత సర్వసమ్మతము గా ♦ నన్ మెచ్చి వాక్శక్తి వం
చన గావింపక, యిచ్చుదానికిఁ గొను మీ ♦ శా! చంద్ర॥ 93

మ॥ అనఘా? నా రచియించు పద్యములలో ♦ నాచారమున్ మానలే
కను గల్పించినవాను, నీకివియు లె ♦ క్కా! నాసమే వెంకిగొం
డను; మిత్రింపఁ గుబేరుఁడో టెందరో ♦ డన్ గల్గఁగాఁబోవ రై
నను, నా మెచ్చుటకిచ్చుమంటి ఘనము లె ♦ న్నన్ చంద్ర॥ 94

మ॥ అనుకూలంబుగ నుండఁబోదితని వి ♦ య్యాటఁబంచు; సుంతైన నీ
వనుమానింపకు, నా యభాగ్యమున దే ♦ వా నీకసంతృప్తి దోఁ
చినఁ దోఁపంగనువచ్చుఁగాని సతికిం ♦ జిత్తంబు నీమీఁద ని
ల్చెను, నీ కద్దియగాదె ముఖ్యమరయన్ ♦ శ్రీ చంద్ర॥ 95

శా॥ పాపవ్రాతభరంబు నీవొకటి నా ♦ పైనుంచి కోపింప, నే
వ్యాపారంబును జేయలేఁగద! నీ ♦ యాజ్ఞల్ వృథాబుచ్చి, నా
పాపంబేమిటొ నేనెఱుంగనిఁక స ♦ న్నాళింపరాకున్న, నా
తాపం బెట్టులడంగు నేదిగతి, త్రా ♦ తా! చంద్ర॥ 96

మ॥ ఇఁక నీకంఠమునందు డాచిన విషం ♦ బె పెట్ట నూహింతువో
ప్రకటంబౌ జడలందుఁ గంగసుధ నేఁ ♦ ద్రావం గృపంజూపుదో
అకటా! నీదయయంటి నీకయిన చా ♦ యం జేయరమ్మంటి, నిం
తకు నీపాదముఁ బట్టుకొంటిఁ గద; నా ♦ న్నా! చంద్ర॥ 97

శా॥ పాత్రంబొక్కటి యచ్చువేసి బుధ స ♦ మ్మోదంబునొందింపఁగా
చిత్తంబందునఁ గోర్కెయుద్భవిలినన్ ♦ సిద్ధింపకిన్నాళ్ళ కా
యత్తంబొందఁగఁ జేసి; తేరచన, నా ♦ యత్నంబు సిద్ధించె కిం
చిత్తైనన్ సుదినంబు నేఁడు; గుణరా ♦ శీ! చంద్ర॥ 98

మ॥ కుదురా హూణశకాది వత్సరములన్ ♦ గూర్పంగ నీనాఁటికొ
పదియున్ దొమ్మిదివందలున్ గడువఁగాఁ ♦ బై బెచ్చుగానున్న ము
ప్పదియున్ దొమ్మిది వత్సరంబునకు నొ ♦ ప్పన్ గృష్ణపక్షంబునన్
దశియన్ బూర్తియొనర్చితీరచన, త్రా ♦ తా! చంద్ర॥ 99

మ॥ వర శ్రీశంకరమంచి వంశజుఁడ నా ♦ పస్తంబసూత్రుండ, ను
ర్వర నాత్రేయసగోత్రసంభవుఁడ, స ♦ ర్సారాట్పురస్థుండ, కా
వ్య రసజ్ఞుండను, "రామకృష్ణకవి" నా ♦ మాంకుండ, నీపేరిటన్
బరమప్రీతిని జెప్పి నీకృతిని గొ ♦ మ్మా! చంద్ర॥ 100